క్లుప్తంగా

ఆవుల కుటుంబానికి పరామర్శ



ఆవుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: రాయచోటి జిల్లా సంబేపల్లి మండలం, అవులవాండ్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత, దేవపట్ల సర్పంచ్ అవుల వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శుక్రవారం అవులవాండ్లపల్లిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఆవుల హర్షవర్ధన్‌రెడ్డి, ఆవుల మల్లికార్జునరెడ్డిని పరామర్శించారు. ఆవుల వేణుగోపాల్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. వేణుగోపాల్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తి నియోజవర్గ ఎన్నికల కోఆర్డినేటర్‌గా పనిచేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లమాడ: మండలంలోని రాగానిపల్లి తండాకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు బీమానాయక్(49) గుండెపోటుతో గురువారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొరకల రమణ శుక్రవారం ఉదయం బీమానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆకట్టుకున్న స్టాళ్లు



స్టాల్‌ను పరిశీలిస్తున్న మంత్రి సవిత, కలెక్టర్ చేతన్, జేసీ అభిషేక్ కుమార్

పుట్టపర్తి టౌన్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా మంత్రి సవిత, కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఆర్డీఓ సువర్ణ స్టాళ్లను పరిశీలించి అధికారులను అభినందించారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాల్ ప్రథమ, అటవీశాఖ ద్వితీయ, పశుసంవర్ధక శాఖ స్టాల్ తృతీయ బహుమతి గెలుచుకున్నాయి.

ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీ



సూచనలిస్తున్న మండల వైద్యాధికారి డాక్టర్ రవినాయక్

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని ఎన్ఎస్ గేట్‌లోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను ఎన్ఎస్‌గేట్ పీహెచ్‌సీ మండల వైద్యాధికారి డాక్టర్ రవినాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాబా క్లినిక్, ధనలక్ష్మి క్లినిక్‌ల బోర్డులు మార్చాలని ఆదేశించారు. క్లినిక్ అని బోర్డు పెట్టి రోగులకు పలు రకాల వైద్యం చేయడం నేరమన్నారు. ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ మీరు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు. అలా కాకుండా ఇంజక్షన్, సెలైన్‌లను ఎక్కించడం లాంటివి చేస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

ప్యాదిండి మాజీ సర్పంచ్ మృతి



ఓబిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కన్వీనర్ దోలా రామచంద్రారెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని ప్యాదిండి మాజీ సర్పంచ్ తిమ్మిరెడ్డిగారి ఓబిరెడ్డి (88) మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దోలా రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నామాల గ్రామానికి వెళ్లి ఓబిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఓబిరెడ్డి ప్యాదిండి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా 1971 నుంచి 1988 వరకు పని చేసినట్లు తెలిపారు.



పుట్టపర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



పోలీస్ క్యాంప్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ రత్న



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీఓ మహేష్



కదిరిలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న న్యాయమూర్తి జయలక్ష్మి

రెపరెపలాడిన జాతీయ జెండా

పుట్టపర్తి టౌన్: ఎందరో త్యాగవీరుల పోరాట ఫలితంతోనే దేశానికి స్వాతంత్య్రం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ రత్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తుంగా ఓబుళపతి జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల, ఎంపీపీ రమణారెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కన్యాకుమారి, మున్సిపాలిటీ మహిళా వింగ్ అధ్యక్షురాలు భారతి, పట్టణ కన్వీనర్ రవి, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, జిల్లా అధికారి ప్రతినిధి ఫొటో సాయి, మాజీ కన్వీనర్‌లు నరసారెడ్డి, మాధవరెడ్డి,ఏడీసీసీ మాజీ డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నారాయణరెడ్డి, ఈశ్వరప్ప, రాంజీనాయక్, నాయకులు ఈశ్వర్‌రెడ్డి రమేష్, గోపాల్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కేశప్ప ఎస్టీడీ నరసింహులు,నాగిరెడ్డి, రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి ముజీబ్ పసపల సయ్యద్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సువర్ణ, తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి , ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి, పోలీస్ స్టేషన్‌పై ఎస్సై లింగన్న త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఇదిలా ఉండగా పొగాకు దుష్పరిణామలపై ప్రజలకు అవగాహన కల్పించిన విద్యార్థులకు మంత్రి సవిత, కలెక్టర్ చేతన్ బహుమతులు అందజేశారు. డీఈఓ కిష్టప్ప, డీఎంహెచ్ఓ ఫైరోజ బేగం, జిల్లా సైన్స్ అధికారి తనూజ్‌కుమార్ విద్యార్థులను అభినందించారు.

ఓడీచెరువు: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యలయంలో ఎంపిపి తుమ్మల పర్వీన్ భాను, తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, శ్రీవిజ్ఞాన్ పాఠశాలలో కరస్పాండెంట్ మస్తాన్, వశిష్ట పాఠశాలలో శివశంకర్‌రెడ్డి, విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ మారగానికుంట్ల ఫక్రుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విజ్ఞాన్ పాఠశాల విద్యార్థుల స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలతో అలరించారు.

నల్లమాడ: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, ఎంపీడీఓ ఆజాద్ బాషా, సీఐ నరేంద్రరెడ్డి తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

కదిరి అర్బన్: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో శుక్రవారం 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పట్టణంలోని పూర్ణియా మదరసాలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకటసన్యాసి శర్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, పట్నం జడ్పీ హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక వేమన బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు అత్తార్ మహబూబ్‌బాషా,ఎల్‌రెడ్డి,ఎస్ఎండీ బాషా, కాటం వీరనారాయణ,రామలింగయ్య తదితరులు గతేడాది పదవ తరగతి ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు,మెమెంటోలు అందజేశారు.

కదిరి టౌన్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కె.జయలక్ష్మి, ప్రభుత్వ ఆస్పత్రిలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, తహసీల్దార్ కార్యాలయంలో మురళీకృష్ణ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాద్ ఉన్నీషా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ వెంకటనారాయణ, కదిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పట్టణ సీఐ వి.నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు షేక్ బాబ్జాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కడప సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ సెక్రటరి బాబా ఫక్రోద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లింగాలలోకేశ్వర్‌రెడ్డి, కన్వీనర్ రవికుమార్‌రెడ్డి, నాయకులు ఎహెసాన్, షకీల్, రమేష్‌యాదవ్, బాబా, గంగాధర్, నాగేంద్ర పాల్గొన్నారు.

తనకల్లు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత దేశాయి సంపీవురెడ్డి మిషన్‌లో మండల కన్వీనర్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మీ, మాజీ సర్పంచ్ పూల నిర్మల, నాయకులు బీఎస్ నిజాం, పూల శంకర్, సూరి, రమేష్‌నాయక్, లక్ష్మీరెడ్డి, ప్రకాష్, హరి, షామీర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొక్కంటిక్రాస్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు భారీ జాతీయ జెండాతో, తనకల్లు సాయిరాం పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకులు వేషాధారణతో ర్యాలీ చేశారు.

నల్లచెరువు: స్వాతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమానుల్లా, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

ఎన్పీకుంట: స్వాతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈటెరాము, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేవేంద్రనాయక్, ఎమ్మార్సీలో ఎంఈఓ గోపాల్‌పాయక్, ఇతర కార్యాలయాల్లో ఆయా అధికారుల జెండా ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యులు తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.పొగాకుకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.షంషిత, షేక్ ఆషిక్, పి.లోహితాశ్రీకు హెచ్ఎం మోహన్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

గాండ్లపెంట: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబూరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి, పీహెచ్‌సీ లో వైద్యాధికారి డాక్టర్ మహేశ్వరమారుతి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ షాదాబ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పొగాకుకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించిన మలమీదపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినులు చందనా, జ్యోత్స్న, హిమచైత్రికకు పుట్టపర్తిలో కలెక్టర్ టీఎస్ చేతన్ ల్యాప్‌టాప్‌లు, ప్రశంసాపత్రాలు అందించినట్లు పాఠశాల హెచ్ఎం హైదర్‌వలి, తెలిపారు.

చెన్నేకొత్తపల్లి/కనగానపల్లి: చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో కనగానపల్లి ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, తహసీల్దార్ ప్రసాద్, చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీపీ అంజలి, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కేజీబీవీలో నిర్వహించిన క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులకు ఎంపీపీతో కలసి పాఠశాల ఎస్ఓ నరసమ్మ బహుమతులు అందజేశారు.

రామగిరి: పేరూరు డ్యాంలోని ఏపీఆర్ఎస్ (గురుకుల) బీసీ బాలుర పాఠశాలలో ఎమ్మెల్యే పరిటాల సునీత జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమలో తహసీల్దార్ రవికుమార్, అధికారలు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి నివాసం వద్ద జెండా ఆవిష్కరించిన నాయకులు, కార్యకర్తలు



ఎన్పీకుంటలో జెండా ఆవిష్కరించిన ఎంపీపీ రాము



నల్లచెరువులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రమణారెడ్డి, అధికారులు



చెన్నేకొత్తపల్లి: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ సురేష్ కుమార్



బత్తలపల్లిలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ బగ్గిరి త్రివేణి



కనగానపల్లి కేజీబీవీలో బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ భాగ్యమ్మ

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం

ధర్మవరం: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మహేష్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రమోద్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రతిభ చూపిన ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందించారు. కాకతీయ విద్యానికేతన్ స్కూల్‌లో విద్యార్థులు జాతీయ నృత్యాలతో దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో అందరిని అలరించారు. కాకతీయ స్కూల్ ఫౌండర్ రామిరెడ్డి, కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్‌లు శెట్టిపి సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. యశోద కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, డైరెక్టర్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పీసీఎంఆర్ స్కూల్‌లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రూపరాజా పీసీఎంఆర్ పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్ రూపరాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు.

మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద..

ధర్మవరంలోని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాసం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తంరెడ్డి, మేడాపురం వెంకటేష్, జిలాన్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు చిల్లవారి భాస్కర్‌రెడ్డి, అమీర్‌బాషా, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, చింతా భాస్కర్‌రెడ్డి, రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి, గుండా ఈశ్వరయ్య, బాలం గోపాల్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్‌లు జయరామిరెడ్డి, షేక్ శంషాద్‌బేగం, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్లు ఉత్తమ ఉద్యోగులకు సర్టిఫికెట్లను అందించారు. ఇక కొత్తపేటలోనున్న ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ చాంద్‌బాషా జాతీయజెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ షేక్ శంషాద్‌బేగం దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి మహనీయుల చేసినత్యాగాలను వివరించారు. ఉషోదయ పాఠశాల డైరెక్టర్లు ప్రభాకర్, డాక్టర్ సుబ్బారావు, హెచ్ఎం నాగభూషణం, ఇన్‌చార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండలంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణస్వామి జెండాను ఆవిష్కరించారు.

తాడిమర్రి: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరంగారావు, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ కృష్ణవేణి జాతీయ జెండాను ఎరుగు వేశారు. దాడితోటలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభచాటిన ఎం.రాణి, పీ.హైందవి, సీ.భవితశ్రీకి గ్రామానికి చెందిన దుద్దేకుంట చిన్న సోమిరెడ్డి రూ.5,000, 3,000, 2,000 చొప్పున నగదు బహుమతులను అందించారు. రామాపురం పాఠశాలలో సర్పంచ్ కుంటాల పుల్లయ్య విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు.

బత్తలపల్లి: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సోమశేఖర్, ప్రాంతీయ పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, గ్రంధాలయంలో గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం హరిప్రసాద్ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

ధర్మవరం రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సాయి మనోహర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్‌బాబు, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ ముస్తఫా, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు జెండాను ఆవిష్కరించారు.



గాండ్లపెంటలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ బాబూరావు



తనకల్లులో జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నల్లమాడలో జెండాకు వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ రంగనాయకులు



దేశ నేతల వేషధారణలో ఉన్న విద్యార్థులతో ధర్మవరం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శంషాద్‌బేగం



పుట్టపర్తిలో జెండాకు వందనం చేస్తున్న జడ్జి ముజీబ్ పసపల సయ్యద్

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

ఓడీచెరువు: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి శాయశక్తులా కృషిచేయాలని రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సంయుక్త కార్యదర్శి ఎద్దుల సతీష్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సూచించారు. ఇటీవల ట్రేడ్ యూనియన్ సంయుక్త కార్యదర్శిగా నియమితులైన సతీష్‌రెడ్డి శుక్రవారం పుట్టపర్తిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో దుద్దుకుంటను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డి, నాయకులు రామసుబ్బారెడ్డి, వెంకటరంగారెడ్డి, నిస్సార్, సుదాకర్, వెంకటనారాయణ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు



మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంటకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న సతీష్‌రెడ్డి, నాయకులు

జాతీయ జెండాకు అవమానం



సగం ఎత్తులో జెండాను ఎగురవేసిన దృశ్యం

చెన్నేకొత్తపల్లి: నాగసముద్రం పంచాయతీ కేంద్రంలో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అధికారులు జాతీయ జెండాను సగం ఎత్తులో ఎగుర వేసి వదిలేశారు. అధికారుల తీరుపై స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. అలాగే వేడుకలకు సర్పంచ్ సుధారాణిని ఆహ్వానించలేదు. అధికారులు ఎలాంటి సమాచారం లేకుండానే జెండాను ఆవిష్కరించారు. తాను వైఎస్సార్‌సీపీ తరఫున సర్పంచ్‌గా ఎన్నిక కావడంతోనే ఇలా చేశారని సర్పంచ్ చెబుతున్నారు.

వడ్డె ఓబన్న ఆశయ సాధనకు పాటుపడదాం

ధర్మవరం: వడ్డె ఓబన్న ఆశయ సాధనకు అందరూ పాటుపడాలని వడ్డెర సంఘం రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ దేరంగుల అంజి, రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు దేరంగుల నారాయణస్వామి, జిల్లా అధ్యక్షుడు మల్లెల దివాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని వడ్డె ఓబన్న విగ్రహం వద్ద శుక్రవారం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు వల్లెపు సుధాకర్, ధర్మవరం నియోజకవర్గం గౌరవాధ్యక్షుడు మల్లెల నారాయణస్వామి, ఉపాధ్యక్షుడు కుంచపు చెనరాయుడు, ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీనివాసులు, వల్లెపు రమేష్, రేపన శ్రీరాములు, కుంచపు సుధాకర్, దేరంగుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించడం బాబు నైజం



పోతులకుంట గ్రామంలో క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న నాయకులు

కొత్తచెరువు: ఎన్నికల్లో అబద్ధపు హామీలు గుప్పించడం, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగించడం సీఎం చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. శుక్రవారం పోతులకుంట గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరిగి మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనకు ఇప్పటి పాలనలకు ఉన్న తేడాను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణా రెడ్డి, ఐటీ వింగ్ ప్రెసిడెంట్ కొండారెడ్డి, యూత్ వింగ్ ప్రెసిడెంట్ అజయ్ భార్గవరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, సురేష్, సాయి, రామచంద్ర, హనుమంతరెడ్డి, రామిరెడ్డి, బావిరెడ్డి, నాని, చిదంబర్‌రెడ్డి, మధుమోహన్‌రెడ్డి, రఫీ, ఓబిరెడ్డి, నరసింహారెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు గౌరవం'

పుట్టపర్తి టౌన్: ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు మరింత గౌరవం పెరిగిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేతజౌళి శాఖ మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే సింధూరారెడ్డి, మాజీ మంత్రిపల్లె రఘునాథరెడ్డి, ఆర్డీఓ సువర్ణ, డీపీటీఓ మధుసూదన్ డీఎం ఇనయతుల్లా పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద శుక్రవారం సాయంత్రం మహిళలకు ఉచిత బస్సు స్త్రీ శక్తి పథకాన్ని హిందూపురం ఎంపీ పార్థసారథి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు.

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం స్త్రీ శక్తి పథకం కింద మహిళలలకు ఉచిత బస్సు పథకాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

బత్తలపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతంను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇళ్లల్లో కలశం స్థాపించి అందులో లక్ష్మీదేవిని ఆవాహన చేసి షోడశోపచారాలతో పూజించారు. అనంతరం విఘ్న నివారణకై గణపతి పూజ చేపట్టారు. సాక్షాత్తూ వరాలనిచ్చే వేలుపు, సకల సంపదలను ప్రసాదించాలని ఆ తల్లిని వేడుకున్నారు. అనంతరం పూజకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేపట్టారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ధర్మవరం రూరల్: గొట్లూరు సమీపంలో శుక్రవారం పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.1,000 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత



విద్యార్థిని తండ్రి రవీంద్రకు ల్యాప్‌టాప్ అందజేస్తున్న యోగి

తనకల్లు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఇంజినీరింగ్ విద్యార్థినికి శుక్రవారం ల్యాప్‌టాప్ అందజేశారు. స్థానిక ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థిని వెన్నెల ప్రస్తుతం అనంతపురంలోని జేఎన్‌టీయూ కళాశాలలో ఇంజినీరింగ్ సెకండియర్ చదువుతోంది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పాఠశాల పూర్వ విద్యార్థి ఎం.యోగి విద్యార్థిని తండ్రి రవీంద్రకు ల్యాప్‌టాప్ అందించారు. అలాగే పాఠశాలలో 200 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు.